RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 17 పేజీలు - 5 వెల - 02/- బుధవారం 11 డిసెంబర్ 2024

## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళు న్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు

వివరాలు 2లో

## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమావేశ మయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, GHMC సమన్వయంతో

వివరాలు 2లో


## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70

వివరాలు 2లో



## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే

వివరాలు 2లో

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

- కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు
- బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

- కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్




**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** కాంగ్రెస్ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండి పడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబ ట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమె త్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతు బీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకు న్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగ దొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండి పడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మ బలిదానాలతో ఉద్యమిస్తు న్నప్పుడు.. సమైక్య వాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మా ర్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం




## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

- పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?
- సరైన కౌంటర్ దాఖలు చేయండి
- తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం
- తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అభ్యర్థులు దాఖలు చేసి న పిటిషన్‌పై.. జస్టిస్ అభయ్ ఎస్

వివరాలు 2లో

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు



## 17న తెలంగాణలో రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

RP నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని GHMC అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని R & B శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని MAUD శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోంఢీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఇండియా కూటమికి మమతాబెనర్జీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నా : లాలూప్రసాద్‌యాదవ్

**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్ 10:** ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెఢీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.



## మరోసారి హస్తినకు సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్లు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

(మొదటి పేజీ తరువాయి)

రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

**● ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం**

**● ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం**



**అక్షర వేదం/న్యూఢిల్లీ,డిసెంబర్10:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేడెట్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హొరాహొరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

**● సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు**

**అక్షర వేదం/బెంగళూరు,డిసెంబర్10:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుతమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999-2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.



## తెలంగాణ నేతన్నలకు శుభవార్త

**● త్వరలోనే చేనేత రుణమాఫీ ● మంత్రి తుమ్మల కీలక ప్రకటన**



**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మ్మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## మీ పనైపోయింది బిడ్డా ..

**● అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కళలు కంటున్నారు**

**● బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**● తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం**

**అక్షర వేదం/హైదరాబాద్,డిసెంబర్ 10:** తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



# దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

● బల్మూరి రావు సుమన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ● కొత్త కిషోర్ గౌడ్ చేతుల మీదుగా దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 10:** బోడుప్పల్ చెంగిచర్ల లోని కొత్త కిషోర్ గౌడ్ ఆఫీసు లో ఈ నెల డిసెంబర్ 29 వ తారీఖు బోడుప్పల్ చెంగిచర్ల లో జరగపోవు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కొత్త కిషోర్ గౌడ్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం గా జరిగింది. డిసెంబర్ 29వ తేదీన బల్మూరి రావు సుమన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం లో ప్రతిభా గల దివ్యాంగులకు అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుంది. టైలరింగ్‌లో శిక్షణ తీసుకొని టైలరింగ్ సర్టిఫికెట్ ఉన్నా వారికి ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుంది.అలాగే ఈ కార్యక్రమంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ ఉంటుంది.కిషోర్ గౌడ్ మాట్లాడుతూ మా యొక్క తమ్ముళ్ళు అన్న మహేష్ గౌని యాదగిరి నిర్వహించబోయే ఈ చక్కటి కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి దివ్యాంగులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ కార్య నిర్వాహక సభ్యులు అన్న మహేష్ చైర్మన్,గౌని యాదగిరి.అలాగే బోడుప్పల్ దివ్యాంగుల నాయకులు బొడ్డు వెంకన్న మరియు తదీతరులు పాల్గొన్నారు.

# పంచర్ షాప్ వ్యక్తి నిజాయితీకి సన్మానించిన ఏసీపీ



**అక్షర వేదం/పెద్దపల్లి, నవంబర్-04:** నాడు ఉదయం చందపల్లి కి చెందిన గజరంగి పోశెట్టి తన భార్య పిల్లలతో బైక్ పై చంధపల్లి నుండి బందంపల్లి కి వెళ్లుచుండగా బైక్ పై నుండి వారి హ్యాండ్ బ్యాగ్ ఎక్కోడో పడిపోయినదని అట్టి బ్యాగులో అందాదా తులం బరువు గల జత చెవి కమ్మలు, జత మాటీలు ఉన్నయని పెద్దపల్లి ఎస్ ఐ లక్ష్మణ్ రావు కి ఫిర్యాదు చేయగా, పెద్దపల్లి పట్టణంలోని సీసీ - కెమెరా ల ద్వారా పెద్దపల్లి బస్ స్టాండ్ సిగ్నల్ పాయింట్ నుండి బంధంపల్లి ఫ్లై ఓవర్ మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయినట్లుగా గుర్తించి అట్టి ఏరియా లో విచారిస్తుండగా, శాంతి నగర్ పెట్రోల్ బంక్ దగ్గర్లో పంక్చర్ షాప్ నడుపుకునే ఎండీ. అఫ్జల్ ర్ /ఓ మోమిన్ పుర అనునతను స్వయంగా పోలీస్ లను సంప్రదించి తనకు హ్యాండ్ బ్యాగ్ దొరికింది అని పోలీస్ లకు ఇవ్వగా ఈరోజు పెద్దపల్లి ఏసీపీ సమక్షంలో అట్టి బ్యాగ్‌లో గల జత చెవి కమ్మలు, జత మాటీలను వారికి ఇవ్వనైనది.నిజాయితీని చాటుకున్న ఎండీ. అఫ్జల్ ను ఏసీపీ , జి . కృష్ణ సన్మానించడం జరిగినది.

# ప్రజా వీరుడు పండుగ సాయన్నకు ఖనిలో ఘనంగా నివాళి....!!

● బహుజన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న జీవిత చరిత్రను ప్రచురించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డాక్టర్ శంకర్ ముదిరాజ్...



**అక్షరవేదం/గోదావరిఖని: డిసెంబర్10:** ప్రజా వీరుడు తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ముదిరాజ్ లు, బిసి కులాల ఐక్యవేదిక నాయకులు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ, 18వ శతాబ్దంలో ప్రజల పక్షాన పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నాటి తెలంగాణ దొరలకు వ్యతిరేకంగా, పేద బడుగు బలహీన వర్గాలు కష్టించి దాచుకున్న సొమ్ము, ధాన్యం ఎత్తుకెళ్లిన రజాకారులను ఎదిరించి ప్రజల సొమ్మును గుంజుకొచ్చి తిరిగి ప్రజలకు పంచిన ప్రజా వీరుడుగా నిలిచాడని పండుగ సాయన్న ముదిరాజ్ ముద్దుబిడ్డ బహుజన బంధు, తెలంగాణ రాబిన్ హుడ్ గా చరిత్రలోకి ఎక్కాడని అంత గొప్ప వీరుని చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. పండుగ సాయన్న ఆశయ సాధనలో ముదిరాజులు బిసి బడుగు బలహీన వర్గాలు ఐక్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, కోమల్ల మహేష్ ముదిరాజ్, తూడి రాజయ్య, బొజ్జ రాజనర్సు, కేశవ వేణి బిక్షపతి, బోయిని కుమార్, రంజిత్, స్వామి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి హోంగార్డుల క్షీరాభిషేకం...



**అక్షర వేదం/రామగుండం:** హోంగార్డుల రోజువారి వేతనం 1000 కి పెంపు చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోతే 5 లక్షల ఎక్స్ గ్రేషియా, వీక్లీ పరేడ్ అలవెన్స్ ను రూ. 200కు పెంచడంతోపాటు, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 2025 జనవరి 1 నుంచి హోంగార్డులకు వర్తింప చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి, ఈ నెల 6 న హోంగార్డుల రైజింగ్ డే సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ హోం గార్డ్స్ ఆఫీస్ వద్ద హోంగార్డులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో హోంగార్డు ఆర్ ఐ మల్లేశం, పెద్దపల్లి జోన్ హోం గార్డ్స్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ మనోహర్, హోం గార్డ్స్ పిఎల్ సి సత్యనారాయణ, కుమార్, బ్రమ్మచారి, శ్రీనివాస్,నర్సయ్య, చంద్రమౌళి, రాము పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో తెలంగాణ తల్లికి క్షిరాభిషేకం..

● తెలంగాణ తల్లి విగ్రహం లోని బతుకమ్మను తొలగించి యావత్ తెలంగాణ మహిళల మనోభావాలను దెబ్బతీశారు ● తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మార్చాలనుకోవటం మూర?త్వం

● పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి, డిసెంబర్ 10:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ ప్రజలను అవమాన పరిచే విధంగా ఉందని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ల బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి క్షమాపణ చెపుతు క్షిరాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగ తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతిసేల విగ్రహంలో మార్పులు చేశారాని, తెలంగాణ తల్లి విగ్రహం పోరాటంతో నెలకొల్పబడిన రూపమని అది తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న వారికే ఆ మమకారం తెలుస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల వెంటే ఉంటామని పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కొత్త రవి గౌడ్, కార్పొరేటర్లు మధుసూదన్ రెడ్డి దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు లేతాకుల రఘూపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి,మీసాల కృష్ణ,వరికల శ్రీనివాస్, శంకరా చారి, చక్రపాణి గౌడ్,ఉప్పరి విజయ్,యాసారం శ్రీనివాస్, జోగిరెడ్డి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ములుగులో ఘనంగా మానవ హక్కుల దినోత్సవ వేడుకలు..




**అక్షరవేదం/ములుగు:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాలు మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ములుగు లో మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి (రాము), ములుగు పట్టణ అధ్యక్షులు ఉప్పుల కోమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ములుగు పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిలో రోగులకు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు ప్రభుత్వ ప్రధానాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ హక్కులను,బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతీ మనిషికి ప్రాథమిక హక్కులతో పాటు ప్రత్యేకంగా జీవించే హక్కు,ప్రశ్నించే హక్కు ఉంటుందని అన్నారు. కొంతమంది క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావని సమస్యలుంటే బ్రతికుండి సాధించుకోవాలని అయన అన్నారు.ఈ ప్రాంతంలో అయితే హక్కులకు భంగం,ఉల్లంఘన జరుగుతుందో,హక్కులు హరించుకపోతాయో ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, నియంతృతత్వం,నిరంకుశత్వం పెరుగుతుందని,దానివల్ల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోడిపాక రవి,జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి,బొచ్చు రాజేందర్, సంయుక్త కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ,గోవిందరావుపేట మండల అధ్యక్షులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, తాడ్వాయి మండల అధ్యక్షులు ఆలం శీను,ఏటూరునాగారం మండల అధ్యక్షులు గంపల శివకుమార్, నాయకులు సంజీవయ్య,గణేష్ యాదవ్,ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లుల చెల్లింపు,విద్యార్థుల సమస్యలపైన అదనపు కలెక్టర్‌కి వినతి...

● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు...





**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ దాసరి వేణుకి విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లుల చెల్లింపు,విద్యార్థుల సమస్యల పైన వినతి పత్రం ఇచ్చి కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి లో భాగముగా పలు డిమాండ్ల పైన పెండింగ్ లో ఉన్న విద్యార్థుల రెండు ఏళ్ల ఫీజు రీయింబర్స్మెంట్ బిల్లులు 4000 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తక్షణమే అన్ని బీసీ ,ఎస్సీ,మైనారిటీ గురుకులాలకు సొంత భవనాలని నిర్మించాలని, కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20,000 స్కాలర్షిప్ మంజూరు చేయాలని, విదేశీ విద్యకి అన్ని దేశాలకు 20 లక్షల స్టైఫండ్ వెళ్లే వారికి అమలు చేయాలని, ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి కూడా ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థుల స్కాలర్షిప్ 1800 నుండి 15 వేలకు పెంచాలని, బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్ ని 200 కోట్లకు పెంచాలని, ప్రభుత్వమే అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లు తెరవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు నోమురి శ్రీధర్,రామగుండం నియోజకవర్గ కన్వీనర్ వింజమూరి సురేష్, పలు మండలాల అధ్యక్షులు,మహిళా అధ్యక్షులు,బీసీ సంఘాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు సిపి నాసా కిట్ల పంపిణీ..



**అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ ప్రతినిధి:** గోదావరిఖనిలోని సంజయ్ నగర్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు . రామగుండం పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాసు చేతుల మీదుగా విద్యార్థులకు నాసా కార్యక్రమానికి సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నాసా కార్యక్రమాన్ని గురించి వివరిస్తూ,విద్యార్థుల వివరిస్తూ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పాఠశాల డీన్ శ్యాంసుందర్ మరియు నాసా ఇన్చార్జి శ్రీకర్,క్యాంపస్ ఇన్చార్జి సందీప్, పిఇటి స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీపీఫ్(కమిటీ) ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు




**అక్షరవేదం/ముత్తారం:** ముత్తారంలో ఎంసిపిఎఫ్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగిన మినీ క్రిస్మస్ వేడుకలు.ఈ వేడుకల్లో ఎంసీపీఫ్(కమిటీ) సభ్యులు, క్రైస్తవ సోదరులందరు ముందస్తుగా క్రిస్మస్ కేక్ కట్ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఎంసిపిఎఫ్ కాన్స్టిట్యూషన్ ప్రెసిడెంట్ డేవిడ్,సెక్రెటరీ అశోక్,జయరాజ్, కృపాకర్ అధ్యక్షులు ఎలీషా,సుదర్శన్,జాన్ వెస్లీ,సామెల్,అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# మాజీ ఉపసర్పంచ్‌ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు...



**అక్షరవేదం/రామగిరి:** మంగళవారం రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎండీ. చోటమియ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారివెంట రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, పుల్లెల కొమరయ్య, కాల్వ శ్రీనివాస్, కన్నూరి వెంకటి, పుల్లెల సతీష్,కాషేట్టి తిరుపతి,నామని కొమరయ్య,తొకల రాకేష్,ఉమ్మనవేన కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథని ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్

**అక్షర వేదం/మంథని:** మంగళవారం రోజున మంథని డిపోను కరీంనగర్ రీజియన్ నూతన రీజనల్ మేనేజర్ బి. రాజు సందర్శించి పలు సూచన సలహాలు ఇవ్వడం జరిగింది.మంథని డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ ఆర్ఎం కు ఘన స్వాగతం పలకారు.అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి నూతన ఆర్ఎం పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మహాలక్ష్మి పథకం వలన ఆర్టీసీకి మంచి ఆదాయం వస్తుంది.కావున ఇదే విధంగా ఉద్యోగస్తులు అందరూ కష్టపడి మహిళలను ఆదరణతో ఆహ్వానించి డిపోను లాభాల బాటకు తీసుకొచ్చి డిపో బస్సుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని తెలపడం జరిగింది..




# ఎన్‌పిఆర్‌డి వికలాంగుల ఆధ్వర్యంలో మహాధర్నా

- వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- సిపిఎం మాజీ శాసనసభపక్ష నాయకులు జూలకంటి రంగారెడ్డి
- వికలాంగుల చట్టాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్
- పెన్షన్ పెంపు కోసం తరలివచ్చిన వికలాంగులు.. నినాదాలతో దద్దరిల్లిన ధర్నా చౌక్




**అక్షర వేదం/హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్లో వికలాంగుల మహాధర్నా రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగినది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పాలకుల అసమార్థత వికలాంగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. పౌష్టిక ఆహారం అందించే బాధ్యత ప్రభుత్వంకు లేదా అని అన్నారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఆలోచన ముఖ్య మంత్రి ఎందుకు చేయడం లేదన్నారు. వికలాంగుల బాధలు ముఖ్యమంత్రి పట్టడం లేదన్నారు. సకలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఆలోచానా ఎందుకు రావడం లేదన్నారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి జ్యోతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులు సమాజంలో వివక్షతకు గురవుతున్నారని అన్నారు. మహిళలతో పాటు వికలాంగులకు ఉచిత ప్రయాణం సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండ్లితో సంబంధం లేకుండా అంత్యోదయ రేషన్ కార్డ్స్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచి 2025 జనవరి నుండే అమలు చేయాలి. కొత్తగా దరఖాస్తూ చేసిన పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు సాయిబాబా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగులకు పెన్షన్ పెంచి అమలు చేస్తుంటే తెలంగానలో ఎందుకు పెంచడం లేదన్నారు. తీవ్ర వైకాల్యం కల్గిన వారికీ 20,000ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షలు యశోద, స్వామి, బస్వరాజు, దశరథ్, అరిఫా, సహాయ కార్యదర్శులు రాజు, నాగలక్ష్మి, గంగాధర్, నర్సిములు, లింగన్న, కాషాప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు, శశికల, చంద్రమోహన్, జగదీశ్, బాలయ్య, రమేష్, మల్లేష్, ప్రకాష్, ప్రభుస్వామి, మురహరి, భుజంగారెడ్డి, దుర్గ, శేఖర్ గౌడ్, లలిత, బాలకృష్ణ, నర్సిములు, కుర్మయ్య, లతో పాటు వివిధ జిల్లాల నుండి వందలాది మంది వికలాంగులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి రూపు మార్చడమంటే తెలంగాణ స్పూర్తిని అవమానించడమే...!!



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 10:** కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపు మేరకు మంగళవారం గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ పాలాభిషేకం చేశారు. నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యునిస్టులు సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలంలో నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్థిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండేదని చందర్ అన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అనేది, ఇది రేవంత్ ఆలోచననే అనుకోవడానికి లేదు, ఇది కాంగ్రెస్ కుట్ర అన్నారు. ముందు బతుకమ్మ చీరలను తీసేసారు.... ఇపుడు బతుకమ్మనే తీసేసారు... రాను రాను రాష్ట్రాన్ని కూడా తీసేసి విలీనం అంటారు కావొచ్చన్నారు. చెయ్యి గుర్తు కనిపించాలనే ఉద్దేశ్యంతో బతుకమ్మను నిమజ్జనం చేశారన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ఈ ముఖ్యమంత్రి ని కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి క్షమించరన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి, అయుత శివకుమార్, కుమ్మరి శ్రీనివాస్, కవిత సరోజిని, మూల విజయ రెడ్డి, నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకుదేవరాజ్, నారాయణదాసు మారుతి, బోడ్డు రవీందర్, మేడి సదయ్య, పిల్లి రమేష్, సట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, కోడి రామకృష్ణ, కొర్రి ఓదెలు, ఇరుగురాళ్ల శ్రావన్, కిరన్ జీ, బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, కర్రావుల రామరాజు, వడ్లకొండ మహేందర్, గుర్రం పద్మ, మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెలాఖరు లోగా రబీ 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డరుకు అప్పగించాలి: జిల్లా కలెక్టర్...

**అక్షర వేదం/పెద్దపల్లి, డిసెంబర్-10:** డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్ కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పని సరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న ఆక్షన్ ధాన్యం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రబీ సీజన్ 2022-23 కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60% ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చెయ్యడం జరిగింది, పెండింగ్ ఉన్న 40% నిర్దేశిత గడువు డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలోజిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆవిర్భావం..

- నూతన కమిటీ ఎన్నిక...



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 10:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సమాజ శ్రేయస్సు ఆశీస్తూ.. నూతనంగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఏర్పడింది. రామగుండం రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక మంగళవారం గోదావరిఖని ఆర్కే గార్డెన్లో జరిగింది. దీనికి ఎన్నికల అధికారులుగా చింతల రాజిరెడ్డి, తూముల, రాజేశ్వరరావు వ్యవహరించారు. అధ్యక్షులుగా బల్మూరి అమరేందర్ రావు, ఉపాధ్యక్షులుగా పి విక్రమ సింహ రావు, ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా చెరుకు బుచ్చిరెడ్డి, కోశాధికారిగా తూముల అశోక్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిట్టూరి జీవన్ బాబు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా చందుపట్ల తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కార్యవర్గం అధ్యక్షులు మాట్లాడతూ, రామగుండం రిక్రియేషన్ క్లబ్ (R.R.C) అనునది వ్యక్తి వికాసము, సమాజ శ్రేయస్సు, దేశ సంక్షేమము అనే లక్ష్యంతో పని చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కోనసాగింపు: సీపీ

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్‌పై చర్యలు



**అక్షర వేదం/మంచిర్యాల, రామగుండం కమిషనరేట్:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. ఈ నిషేధాజ్ఞలు 01-12-2024 నుండి 01-01-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. **డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.

## కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన ఆర్జి-3 జియం...



**అక్షరవేదం/రామగిరి:** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని ఆర్ జీ 3 ఏరియా జి ఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఆర్ జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి అథ్లెటిక్స్,స్విమ్మింగ్,త్రో బాల్ పోటీలను మంగళవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో 6 బెల్లంపల్లి-మందమర్రి,శ్రీరాంపూర్, రామగుండం -1,2, 3 - భూపాలపల్లి,మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఎస్ ఓ 2 జియం లు జి.రఘుపతి, బండి నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి,ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు



**అక్షర వేదం/నారాయణపేట:** మద్దూర్ (నారాయణపేట జిల్లా): లో ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేసి మానవ హక్కులు, బాధ్యతలు అనే అంశంపై అవగాహన కల్పించిన ఎన్ హెచ్ ఆర్ సి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లెపల్లి సువర్ణ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలకు చుట్టాలు ఎవరు కాదని చట్టం ముందు అందరూ సమానులే అని అవినీతి అక్రమాలు చేసిన వారికి మన భారత రాజ్యాంగ చట్టాల ప్రకారం న్యాయస్థానాలు తప్పక శిక్షలు విధిస్తాయని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె కోరారు. జిల్లా సంయుక్త కార్యదర్శి మసి పవన్, ప్రచార కార్యదర్శి కురువ మనోజ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నేడు బిజెపి బైక్ ర్యాలీ..!



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్10:** ఆరు గ్యారెంటీలు, 66 అబద్ధాలాతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఏడాది గడిచినా హామీలు అమలు చేయడం లేదని నిరసనగా నేడు బిజెపి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని రామగుండం నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కందుల సంధ్యారాణి, మెరుగు హనుమంత్ గౌడ్ మాట్లాడారు. మహిళలు రైతులు నిరుద్యోగ యువతను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏడాది గడిచిన సంక్షేమ పథకాలు అందడం లేదని రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని అన్నారు. అలాగే రామగుండం నియోజకవర్గంలో కూడా ప్రజలకు వ్యాపారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అధికారులు ముఖ్యంగా రామగుండం ఎమ్మెల్యే నిరంకుశ పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట శివాజీ, పిడుగు కృష్ణ, కోమల మహేష్, జక్కుల నరహరి, గుండబోయిన భూమయ్య, కొండపర్తి సంజీవ్, కోడూరి రమేష్, పెద్దపల్లి రవీందర్, కొమ్ము గట్టయ్య, బాణాల స్వామి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ...

**అక్షరవేదం/పెద్దపల్లి:** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ కమిషన్ ఫర్ ఇండియా రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ తక్దీర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో పండ్లు,బిస్కెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తక్దీర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కొరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హెచ్ ఆర్ సి ఐ అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో గల బాలికల హాస్టల్ లను సందర్శించి విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనార్టీ బాలికల పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉండడం గురించి ప్రిన్సిపాల్ ను సంప్రదించగా మైనారిటీలలో ఎక్కువగా హాస్టల్లో ఉండడానికి ఆసక్తి చూపించడం లేదని అందుకు తగిన అవగాహనను కల్పించుటకు ప్రతి సంవత్సరం కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం సెక్రటరీ గడ్డం సత్యం,మీడియా సెక్రటరీ బోయిని ప్రసాద్,మధు తదితరులు పాల్గొన్నారు.



# యు రాములు స్మారక స్తూపం.. తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి: ఐఎఫ్టియు



**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 10:** సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడి అండగా నిలిచి అసువులు బాసిన యు రాములు స్మారకస్తుపాన్ని కార్మికుల విరాళాలతో నిర్మించామని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ, నగర అభివృద్ధి సుందరీకరణ పేరుతో స్మారక స్తూపాన్ని తొలగించే నిర్ణయాన్ని మున్సిపల్ అధికారులు ఉపసంహరించుకోవాలని కృష్ణ కోరారు. కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పోరాడి అమరుడైన యు రాములు స్మారక చిహ్నంగా కార్మికుల విరాళాలతో నిర్మించామని, నగర అభివృద్ధికి మేమేం అడ్డుపడం కానీ తొలగించాలనుకుంటే మరొక స్థలములో మున్సిపల్ అధికారులే స్మారకస్తూపాని నిర్మించాలని, అలా కాకుండా భయభ్రాంతులకు గురి చేసే విధంగా బెదిరిస్తే కార్మిక వర్గం ఎదురు తిరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి అశోక్ చంద్రయ్య, మల్లేష్, తిరుపతి, రాజేశం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీడియో జర్నలిస్టులపైన జరిగిన దాడిని ఖండించిన డిజెఎఫ్...

**● మోహన్ బాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:** మంగళవారం సాయంత్రం మోహన్ బాబు ఇంటి వద్ద వీడియో జర్నలిస్టులు , రిపోర్టర్ల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.సమాజంలో పెద్దమనుషులు లాగా చలామణి అవుతూ జంతువుల ప్రవర్తిస్తున్నారు.క్రమశిక్షణ గలిగిన మోహన్ బాబు మీ ఇంట్లో జరిగే పంచాయితీ గురించి మాకు ఎలా తెలుస్తుంది అది మీరు ఇచ్చే లీకుల వల్లనే కదామోహన్ బాబు మీ ఇంటి వద్ద న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడి మీకున్న అహంకారానికి మీ దిగజారుడుతనానికి నిదర్శనం మీరు సొసైటీలో ఎదగాలనుకున్నప్పుడు మీరు బాగా డబ్బులు సంపాదించాలి అనుకున్నప్పుడు పేరు సంపాదించాలనుకున్నప్పుడు మేము అవసరం మీకు సమాజంలో మీరు పేరు లేని మనుషులు అయితే మీ కుటుంబ సభ్యులే లీకులు ఇవ్వకపోతే మేము ఎందుకు వస్తాం మీ దగ్గరికి..సిగ్గుండాలి మీడియా ప్రతినిధులపై దాడి చేయడానికి దీనిని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) పెద్దపల్లి పక్షాన తీవ్రంగా ఖండిస్తుంది.పోలీసులు సమక్షంలో దాడి జరగడం జర్నలిస్టుల భద్రతకు భరోసా లేదని మరొకసారి రుజువు అయింది దీనిపై ప్రభుత్వ పెద్దలు స్పందించాలి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డి జెఎఫ్ డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుండి ఎన్టిపిసి ఉన్నత పాఠశాల రామగుండంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక,ఇన్ స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలు : డిఇఓ డి.మాధవి...

**అక్షర వేదం/పెద్దపల్లి:** జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక,ఇన్ స్పైర్ అవార్డుల ప్రదర్శనలను ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి జ్యోతినగర్ రామగుండంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వశాఖ,ఎన్.సి.ఈ.ఆర్.టి ఆదేశాల మేరకు ముడు రోజుల పాటు జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన(డి.ఎల్.బి.వి.పి–2024బి25), జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ (డి.ఎల్.ఇ.పి.సి–2023బి24) ప్రదర్శనలను ఒకే వేదికపై నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.'సుస్థిరమైన భవిష్యత్తు కొరకు శాస్త్ర సాంకేతికత' అనే ప్రధాన అంశంపై ఆహారం,ఆరోగ్యం,పరిశుభ్రత,రవాణ–సమాచార రంగం,సేంద్రీయ వ్యవసాయం,విపత్తుల నిర్వహణ,గణిత నమూనాలు, కంప్యూటేషనల్ థింకింగ్,వ్యర్థాల నిర్వహణ,వనరుల నిర్వహణ లాంటి ఏడు ఉప అంశాల్లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.అలాగే ఇన్ స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రదర్శనలో భాగంగా జిల్లా నుండి ఎంపికైన 71 మంది విద్యార్థులు పాల్గొనున్నట్టు తెలిపారు. ఇప్పటికే నమోదు చేసుకుని ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులందరూ తమ సమాజహిత వినూత్న ఆవిష్కరణలతో,సంక్షిప్త సమాచారం,గైడ్ టీచర్ వెంట బుధవారం ఉదయం 9.00 గంటల వరకు ఎన్.టి.పి.సి పాఠశాలకు చేరుకోవాలని తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమం,భోజన అనంతరం జిల్లాలోని పాఠశాలల విద్యార్థులను ప్రదర్శన తిలకించుటకు అనుమతిస్తారని తెలిపారు.ఈ నెల 12వ తేదీన సుస్థిర భవిష్యత్తు–ఆరోగ్యంకు చిరుధాన్యాలు పై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఒక పాఠశాల నుండి ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే హాజరు కావాలని పేర్కొన్నారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**అక్షర వేదం/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10:** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ ఏ రవీందర్, ఎంపీడీవో, తాసిల్దారు, మండల విద్యాధికారి, మరియు మండల ఎస్ జి ఎఫ్ రెడ్డి మండల పంచాయతీ అధికారుల తో కలసి క్రీడలను ప్రారంభించారు.ఈ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది. కాబట్టి కోకో వాలీబాల్ ఆటలలో తిమ్మాపూర్ జట్టువిజయం సాధించింది. తేదీ11-12-24 రోజు మహిళలకు ఖో ఖో, కబడ్డీ, వాలిబాల్ ఆటలు మరియు 12 వ తేదీ రోజున అథ్లెటిక్స్ లలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడును.ఎంపీడీవో గారు మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికల్లాసానికి మరియు శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు మా తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల చాలా ఆసక్తిని కనబరుస్తుంది మారుమూల పల్లెల్లోని క్రీడాకారులను జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కాకుండా ఒలంపిక్స్ లో కూడా పాల్గొనాలని మన సీఎం గారి లక్ష్యం అందుకు అనుగుణంగా క్రీడా వర్సిటీని పెద్ద ఎత్తున ప్రారంభించుకొని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను మరింతగా సానబెట్టి వారిని ఉత్తమమైన క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దీనిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని వారు ఉన్నత స్థాయిలో రాణించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ రోజు బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఆటలు నిర్వహించనైనది. కాబట్టి కోకో వాలీబాల్ ఆటలలో తిమ్మాపూర్ జట్టువిజయం సాధించింది. తేదీ11-12-24 రోజు మహిళలకు ఖో ఖో, కబడ్డీ, వాలిబాల్ ఆటలు మరియు 12 వ తేదీ రోజున అథ్లెటిక్స్ లలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించబడును.

# తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**అక్షర వేదం/మంథని:** మంత్రి శ్రీధర్ బాబు కుటుంబం నలభై ఏళ్లకు పైగా మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కానీ మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్ బాబు నియోజకవర్గానికి చేసిందేమి లేదు.ఏడాదిలో స్థానిక ఎమ్మెల్యేగా ఫెయిల్ అయ్యారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పటికీ శ్రీధర్ బాబు తన నియోజకవర్గాన్ని పట్టించుకోవడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి పదేపదే శ్రీధర్ బాబు పేరు పదే పదే తలుస్తారు కానీ ఏడాదిలో మంథనికి కొత్తగా చేసిందేమి లేదు.శ్రీధర్ బాబు ఏడాది వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేస్తున్నాం. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కోసం తట్టెడు మన్ను తీయలేదు. స్థానికంగా పరిశ్రమలు పెడతా అన్నాడు.నిరుద్యోగులకు ఉపాధి అన్నారు.ఇప్పటికి వరకు ఆ ఊసే లేదు.మంథనిని ప్రధాన నగరాలతో కలిపే రోడ్ల నిర్మాణంపై శ్రీధర్ బాబు శ్రద్ధ వహించడం లేదు.ఇసుక దందా జరుగుతోందని ఎన్నికల సందర్భంగా ఆరోపించిన శ్రీధర్ బాబు ఇసుక రీచ్‌లు పెంచారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నారు.శ్రీధర్ బాబు దాన్ని పట్టించుకోవడం లేదు. మంథనిలో అన్ని మాఫియాలు చెలరేగుతున్నాయి.విద్యా సౌకర్యాలు మెరుగు పరిచేందుకు శ్రీధర్ బాబు కనీసం ఒక్క రివ్యూ కూడా చేయలేదు. మెడికల్ కాలేజీ తెస్తానని చెప్పి ఆ మాటే లేదు. ఓడేడ్ దగ్గర బ్రిడ్జి నిర్మాణంపై శ్రీధర్ బాబు స్పందన శూన్యం. ప్రాజెక్టు భూ నిర్వాసితులను ప్రతిపక్షంలో ఉన్నపుడు రెచ్చగొట్టిన శ్రీధర్ బాబు ఇపుడు వారికోసం చేసిందేమి లేదు.శ్రీధర్ బాబు మంథనిలో పోలీస్ స్టేషన్లను కాంగ్రెస్ కార్యాలయాలుగా మార్చారు. ప్రజల,బీఆర్ఎస్ కార్యకర్తల ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోవడం లేదు. ఓటు బ్యాంకు రాజకీయాలకే శ్రీధర్ బాబు ప్రాధాన్యత ఇస్తున్నారు.మంథని కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి చెందింది. పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రిగా శ్రీధర్ బాబుకు ఎన్నో అవకాశాలున్నా మంథనిని పట్టించుకోవడం లేదు. ఈ ఛార్జ్‌షీట్‌తోనైనా శ్రీధర్ బాబు కళ్ళు తెరిచి మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి.

# సమాజంలో మానవ హక్కుల కాపాడాలి: ఈదునూరి శంకర్




**అక్షర వేదం/గోదావరిఖని: డిసెంబర్ 10:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గోదావరిఖనిలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో మన హక్కులు–మన భవిష్యత్తు. అనే సదస్సు నిర్వహించారు. తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈదునూరిశంకర్ మాట్లాడుతూ, మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం దేశంలో అనాదిగా కులం, అంటరానితనం, పేదరికం వలన మానవ హక్కులు మనుషులపై వివక్ష చూపడం దేశంలో నేటికీ కొనసాగడం బాధాకరం కులం పేరుతో మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కువగా ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. సమాజంలో ప్రజాస్వామ్యక వాతావరణం ప్రోత్సహించాలి అప్పుడే మానవ హక్కులు కాపాడబడుతాయని, అప్పుడే ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరన్నారు. మానవ హక్కుల కల్పనకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఛాంపియన్ గా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఇబ్రహీం, ఎల్ల బోయిన మల్లికార్జున్, బుద్దే గోవర్ధన్, ప్రముఖ న్యాయవాది దూడపాక లింగస్వామి, అవినాష్, రమేష్, యు.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి, కృత్రిమ మేధ రంగాల్లో ప్రపంచ గమ్యస్థానం హైదరాబాద్: ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు...

**అక్షర వేదం/హైదరాబాద్:** మౌలిక వసతులు, ప్రతిభావంతులైన మానవ వనరులు సమృద్ధిగా అందుబాటులో ఉన్న హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి, జిసిసి, కృత్రిమ మేధ రంగాలకు గమ్యస్థానంగా అభివృద్ధి చేయగలిగామని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యుఎస్ ఐబిసి), తెలంగాణా (భారత్) ల మధ్య మంగళవారం నాడు ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్యం పెంపొందించే విషయమై ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. జిసిసి ల ఏర్పాటుకు ప్రపంచ స్థాయి ఎకోసిస్టమ్ ను సృష్టించేందుకు తమ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రపంచంలోని దిగ్గజ ఐటీ, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ జిసిసిలు ఇక్కడ ఉన్నాయని, భవిష్యత్తులో సిలికాన్ సిటీనే హైదరాబాద్ కు రప్పించాలన్న సంకల్పం తమకుందని వివరించారు. పరిశోధన, అభివృద్ధి రంగాలకు కూడా అనువైన వాతావరణం ఉందని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడంలో హైదరాబాద్ ను భాగస్వామిగా చేయాలని ఆయన కోరారు. ఏఐ రంగంలో దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉండేందుకు 200 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు గుర్తు చేసారు. ఏరో స్పేస్, డిఫెన్స్, విద్యుత్తు, బ్యాంకింగ్, డిజిటల్ పేమెంట్స్, పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించి హైదరాబాద్ లో అత్యంత అనుకూల వాతావరణం నెలకొల్పామని తెలిపారు. యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ అమెరికా వాణిజ్య, పారిశ్రామిక రంగానికి రాష్ట్రాన్ని మరింతగా పరిచయం చేసి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యుఎస్ ఐబిసి ఎండీ రాహుల్ శర్మ, సీనియర్ డైరెక్టర్ ఆదిత్య కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే..



**అక్షరవేదం/పెద్దపల్లి:** పెద్దపల్లిలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు మార్చుతూ రూ.51 కోట్లను మంజూరు చేసిననందుకు గాను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి ధన్యవాదాలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

# పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా..

**- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**అక్షరవేదం/రామడుగు, డిసెంబర్ 10 :** రామడుగు మండల కేంద్రంలో సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు 2002320, సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ 1753500 చెక్కులనుఅందజేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంపేదింటి ఆడపడుచులకుఅండగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఉన్నదనిచొప్పదండి.నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.వివిధ గ్రామాలకు సంబంధించి 20 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సిఎం సహాయ నిధి 70 చెక్కులు. అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి. వినియోగించు కోవలన్నారు.ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ పిఎస్ఎ చైర్మన్ మురళీకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉపుల అంజనీ ప్రసాద్ కరీంనగర్ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ జడ్పీ కో ఆప్షన్ శుక్రుద్దీన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి కాడే శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం సీనియర్ నాయకులు రేణికుంట బాపురాజు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు కర్ణ శీను బాలా గౌడ్ రాజలింగు పోచయ్య మాణిక్యం డైరెక్టర్ మేకల స్వామి రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలి క్రీడా నైపుణ్యతను చాటాలి

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**అక్షరవేదం/రామడుగు,డిసెంబర్ 10 :** రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో సీఎం కప్పు క్రీడలు పురస్కరించుకొని కబడ్డీ వాలీబాల్ కోకోపురుషులకు పోటీలు జరిగినవి.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం క్రీడలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడా నైపుణ్యతచాటాలనిఅన్నారు.మండల ఎంపీడీవో ఎస్. రాజేశ్వరి ఎంఈఓ అంబాటి వేణు కుమార్ ఎంపీఓ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు .సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అని దత్తాత్రీ పిడి తెలిపారు రమేష్ పిడి, రూప పిడి, ఇజాస్ పిడి, వీర్ పాల్ పిడి, వెంకటలక్ష్మి, పిఈటి, రాజశేఖర్ పి ఈ టి, ఆశాలు పి ఈ టి క్రీడల ను నిర్వహించారు.

# కావేరి జిన్నింగ్ మిల్ సిసిఐ కొనుగోలు కేంద్రాలని ఆకస్మిక తనిఖీ

**- చేసిన గోపాలరావుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి , తిరుమల తిరుపతి**

**అక్షరవేదం/రామడుగు,డిసెంబర్ 10:** రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్ సీసీఐ పత్తి కొనుగోలు సెంటర్లోని. మ్యాచర్ మిషన్ను. ప్రైవేట్ కావేరీ. జిన్నింగ్ మిల్. మాచర్. మిషన్ ను. పరీక్షించడం జరిగింది. రెండు మిషన్లు ఒకేలాగా. మ్యాచర్ రావడంతో. పత్తి అమ్మడానికి వచ్చిన రైతులతో కలిసి మాట్లాడి. పత్తిని సిసిఐకే. గవర్నమెంట్ కేటాయించిన . ఎక్కువ.రేటుకు అమ్మాలనిచెప్పడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఏదైనాసమస్యలుఉన్నచో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి ముదిరాజ్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రవేటు దళారులకు అమ్మిరైతులు నష్టపోకూడదని కోరారు.